సహజమైన జీవితాన్నించీ, అత్యంత సహజంగా 'ఎక్స్ప్లాయిటేషన్'ని చిత్రించిన కథ !

## "రాక రాక వచ్చావు రెండు రోజులుండి వెళ్ళన్నయ్యా."

"ఉంకో పాలొత్తాన్లేమ్మా! దురగమ్మకి యియ్యాలో, రేపో కానుపొచ్చేట్టుంది. సంటోడి కాల్లో ముల్లిరిగి బెమ్మ పెళయమై కూచ్చుంది. పెద్ద డాట్రుగార్కి సూపిచ్చా. రేపు సోమార్నాడు తీసుకొత్తే అప్రేసన్ చేత్తానన్నాడు. పెద్దోడికి రాశా, డబ్బేవన్నా పంపిచ్చమని. అదిపరిసి తెట్టుందో, ఏదో నా తిప్పలు నే పడాలి. అన్నీ సకబెట్టుకుని మీ ఒదిన్నొంటెట్టుకు నుంకోపాలొత్తాలే" అన్నాడు రాజయ్య.

# పరిహారం

పి. సుజాతాదేవి

"ఆ ...ఇన్నేళ్ళ కిప్పుడొచ్చావ్. అదీ వాళ్ళింట్లో పెళ్ళికి. ఇక నువ్వు తీరుబాటు చేసుకుని ఒదిన్ని తీసుకొస్తానంటె నమ్మాల్సిందే" అంది పార్వతమ్మ నిష్ఠూరంగా, దిగులుగా.

"నాకు మాత్తరం వుండాలని లేదా? ఏం జేత్తాం! బరువు బాజితా రెక్క పట్టుకుని ఈడ్చుకపోతంటె ఎల్లాలి మరి" నవ్వాడు రాజయ్య.

ఎండిన చెంపలమీద నీరెండలా పాకిన నవ్వు. అనుభవాలతో పండిన తలా. లోతుకుపోయిన కళ్ళల్లో నీటిపొర.

"ఎలా అయిపోయాడు రాజన్నయ్య—వ్వ్" పార్వతమ్మ తడి కళ్ళతో అలా చూస్తూ వుండిపోయింది.

వాళ్ళిద్దర్నీ అలా చూస్తున్న పెరుమాళ్లు పొడిగా ఓసారి దగ్గి:

"అంత అర్జెంటు పనులు పెట్టుకుని రాకపోతేనేమయ్యా ఈ ఊళ్లో మీ చెల్లెలుందని తెలిసే అట్టా చెప్పుల్లో కాళ్ళెట్టుకుని వస్తే ఎట్టా" అన్నాడు చనువుగా గదుముతూ.

"అసలు రావాల్సింది గాదు బావయ్యా మన రామారావుగారు తెలుసుగా."


"రామారావంటే ! —"

"అదేనండీ ........ తాయారు లేదూ ! మా పెద్దనాన్న కూతురు, వాళ్ళాయన, అతని మేనమామలున్నదీ వూళ్ళోనేగా" అంది పార్వతమ్మ.

"ఆ ఆ....అతనే— జీపేసు కెళ్తున్నా నువ్వు కూడారా మావయ్యా అని పిల్చాడు. పిల్ల చూత్తే అట్టావుంది. సంటోడ్ని సోమవారం ఆస్పత్రిలో సూపించాలి రాన్లే అంటే ఇన్లే"

"సోమార్నాటికి రావా ఏంటి. అక్కడ నాకు తెలిసిన డాట్రుకూడా వున్నాడు. తీసుకెళ్ళి సూపిత్తాలే అన్నాడు. సరేగదా అనొచ్చా" అన్నాడు రాజయ్య.

"పలకరిత్తే సరిగ్గా మాటే జెప్పడు"





పుట్టిన తేదీ 26-4-49. జన్మస్థలం ఏలూరు. ప్రస్తుత నివాసం విజయవాడ. శ్రీవారు శ్రీ దోకల నారాయణరావు, ఆడిటర్, పి యు సి., తెలుగు విశారద, హిందీ భూషణ్. మొదటికథ "ప్రయాణం" "ఆంధ్రజ్యోతి" వారపత్రిక 1970 జులై. మొదటి నవల "వెన్నెల వాన" "సౌమ్య" మాసపత్రిక 1979 జులై. ముప్పైదాకా కథలు వివిధ వారపత్రికలలో. నాలుగు నవలలు పరిశీలనలో. రేడియోలో తరచు ప్రసంగాలు-కథానికలు.

ఇంతవరకు, ఇది నేను రాశాను అని ఆత్మతృప్తి కలిగించేదిగా ఏదీ వ్రాయలేదు. బాల సాహిత్యంలో కృషి చెయ్యాలని వుంది. ఏ రచన అయినా మానవతా దృక్పథంతో, సృజనాత్మకంగా ఉండాలని నా అభిప్రాయం.

—డి. సుజాతాదేవి

అంటున్న పెరుమాళ్ళు మాటల మధ్యలో -

"అ... గేదెనొకదాన్ని కొన్నాం. శ్రేదాన్ని తోలుకపోవాలి మాపిటికి" అన్నాడు రాజయ్య.

"అదా సంగతి" అని పెళ్ళుననవ్వాడు పెరుమాళ్ళు. పార్వతమ్మ ముఖం చిట్లించి భర్తకేసి చూసి లోపలి కెళ్ళిపోయింది.

"చిన్నోడి కాలు ఆప్రేసన్ చేసేదాకా ఎందుకు రానిచ్చారు మొదటే చూపించక" అన్నాడు పెరుమాళ్ళు.

"ఇంత జేత్తదనుకోలే. ఏదో గుచ్చుకుంది. తీశాం అనుకున్నాం. కొత్త వాపూ సెపూ ఉంటంటే ములగాకేసి కట్టాం. జీలకర్రా, ఎల్లుల్లీ ఉడికించికట్టాం. బెల్లమూ, సున్నమూ, కలిపి కట్టమని ఎవరో చెబితే అదీ చేశాం. అసిరెడ్డేం చెయ్యలేదు. ఎవుడేం జెబితే అదల్లా చేసింది మీయప్ప. చివరకు కాలు వాచి రోలయిందన్నటు ముదిరిపోయింది. ఆఖరి మాటగా ఆస్పత్రికి దీసికెళ్తే ఆయన సాలొచ్చేదాకా తిట్టి, ఇంజెషన్ చేసి సోమారం ఆప్రేసను జేత్తనన్నాడు. అక్కడే వుంచితే మంచిదన్నాడు. మళ్ళా మంచాలు కాళీ లేవన్నాడు. ఎంత బతివిలాడుకున్నా లాభం లేకపోయింది. పేరుకు ధరమాస్పత్రి. డబ్బుంటేనే ధరమం. సోమారమెళ్తే ఏమవుద్దో అని లోవల్లోవల జుడుత్తానే వున్నాం. ఏవో రామారావు చెప్తానన్నాడు గదా అని కాస్త ధైర్యం తెచ్చుకుని బొచ్చా. ఆయన పున్నెమా అని ఆడి కాలు బాగైతే....."

ఇంకా ఏదో కష్టం, సుఖం కాసేపు చెప్పుకున్నాడు రాజయ్య.

పెరుమాళ్ళు ఊ కొడుతూనే వున్నా మనసులో ఏవేవో జ్ఞాపకాలు. తన పెళ్ళయిన కొత్తలో రాజయ్య డాబూ, దర్పం. అన్నింటికన్నా పార్వతిమీద ఉన్న ప్రేమ. ఆ కారణంచేత తనంటే చూపిన అభిమానం, గౌరవం అతనింకా మరచిపోలేదు. అవడానికి అన్నదమ్ముల బిడ్డలైనా వాళ్ళిద్దరి మధ్యవున్న మమకారం ఒక తల్లి బిడ్డలకైనా వుండదు. పెళ్ళయినకొత్తలో పార్వతెప్పుడయినా కలతగా కనిపిస్తే రాజయ్య మాట చెప్తే చాలు కలకల్లాడిపోతూ ఏవేవో కబుర్లు చెప్పేది. ఇప్పుడైతే రాజయ్య జ్ఞాపకమొస్తే కలతబారిపోయి కళ్ళు నింపుకుంటుంది.

"పిల్లగాళ్ళ సదువులెప్పుడౌతాయ్?" రాజయ్య ప్రశ్నతో ఉలిక్కిపడి.

"ఏం చదువులో ఏంటో! చదువుల పేరుతో ఖర్చయింది చూస్తే గుండె గుభేలుమంటుంది. ఎక్కడ గట్టెక్కుతామో ఏమో" అన్నాడు పెరుమాళ్ళు.

"అటనకలే ఆనకనాళ్ళాఫీసరైతే నువుగాదేంటి మీసాలు మెలేసేది."

మేనల్లుళ్ళాఫీసరైనంత సంబరంగా ముసిముసి నవ్వులతో అన్నాడు రాజయ్య.

"ఆ... నువ్వూ, నేనూ మీసాలుమెలేసుకోవాల్సిందే. చెవులు మెలేసి సంపాదన గుంజుకునేవాళ్ళు వేరే వుంటారు." విరక్తిగా అన్నాడు పెరుమాళ్ళు.

గోధుమపిండి కలిపి ముద్దగా చేస్తూ అటొచ్చి కూర్చుంది పార్వతమ్మ పెరుమాళ్ళు మాటలు విని.

"ఎందుకండీ.... ఇంకా యింటోఅడుగుపెట్టని ఆడపిల్లలనలా ఆడిపోసుకోటం. మేమంతా మీ మీద పెత్తనాలు చేస్తున్నామా" అంది.

"మన కాలం ఏరు. ఇప్పుడు పిల్లలు



ఏరు" అన్నాడు పెరుమాళ్ళు.

"మంచికీ. చెడుకీ ఏ కాలమైతే నేంలే" అన్నాడు రాజయ్య.

"అమ్మా.... నూనె కాలిపోతోంది. రా...." కూతురు పిలుపు విని.

"కాళ్ళుకడుక్కు-రండి" అంటూ లోపలి కెళ్ళింది పార్వతమ్మ.

"బుజ్జీ కనబడతానేవుంది. పిలగాళ్ళి ద్దర్నీ చూసి చానాళయింది" అంటూ భోజ నానికి లేచాడు రా౯ఐయ్యా.

*   *   *

"చేతినిండా డబ్బున్నా సుఖం లేకుండా ఉంచీ పాడు ఊళ్లో. కాయితాలమీద కాయి తాలు రాసి పెడతానే వున్నాం. అతీలేదు గతీలేదు. ఎల్రటీ వుంటేనేకదా ఏ సదు పాయమైనా."

రెవిన్యూఆఫీసరు రామారావుతో సాధక బాధకాలు చెప్పుకుంటున్నాడు ఊరి కామందు సోమయ్య.

"రేపు మళ్ళీ అప్లికేషన్ రాసి తీసుకు రండి. నేను చూసుకుంటాను" బింకంగా అన్నాడు రామారావు.

అప్పుడే రాజయ్య వచ్చి ఆ పక్కనే వందిరి గుంజనానుకుని నిలబడ్డాడు.

"అయ్యా కలెక్ట్రాఫీసులో సుందరయ్యగారు తమరికి బాగా తెలుసా ?"

వినయంగా చేతులు నలుపు౯ంటూ అడిగాడు ఆ వూరికి బడిపంతులు. పంతులు అనేకన్నా చిల్లరకొట్టు చిట్టెమ్మ భర్త అంటేనే బాగా తెలిసే కాంతారావు.

"తెలియకేం ఈ మధ్యనే ప్రమోష నొచ్చిం దాయనకు హెడ్‌క్లార్క్‌గా" అన్నాడు రామారావు.

"ఆ....వచ్చిందిలెండి అయినా ఈ వేసవి శెలవులయ్యేసరికి రిటైరై పోతా డంట లెండి. మొన్న నేనూ, మా బావ మరిదీ వెళ్తే రిటైరయ్యే లోపల కొడుకు పెళ్ళి చెయ్యాలనుందన్నాడు."

"కూతుర్నివ్వాలనా ఎత్తు." అన్నాడు పక్కనే వున్న మరోరైతు.

"అదేనండీ—తమరో మాట వెయ్యాలి. ఏదో మా మంచిచెడ్డల గురించి మీరను కూలంగా ఒకమాట చెప్పి ఒప్పించాలి. ఆయన కాళ్ళ లావుగుంది. మేమూ అమాం బావతు పదివేల వరకూ ముట్టజెబుతాం."

"నేను పిలిపించి మాట్లాడతాలే."

వరాలిచ్చే వేలుపులా చిరునవ్వుతో అన్నాడు రామారావు.

"ఎంత చెట్టు కంతగాలి. నా కూతురు పెళ్ళికి వున్న మడిచెక్క అమ్ముకున్నాను. ఆభ్బా అంతే. ఇన్నేళ్ళా మొగుడూ, పెళ్ళాం కష్టపడి దాసిందంతా జమేస్తారు." అనుకున్నాడు రాజయ్య.



ఇంతలో ఈ మాటలయ్యేట్టులేవనుకుని

"నేనింక బయల్దేరతాను బాబూ" అన్నాడు రాజయ్య ఒకడుగు ముందుకేసి.

"ఆ....ఆ....నేను మధ్యలో కలుసు కుంటాన్లే" అని.

"మామయ్యా....గేదె నీయన కప్ప జెప్పెయ్యి" అన్నాడు రామారావు.

"ఉప్పుడే మనదొడ్లో కట్టేసి మేతే సొచ్చా. నువు భోంచేసి కాసేపు కూచో అన్నా! నెల పొడిచాక బయల్దేరు. ఎన్నెల్లో సల్లగెల్లిపోవచ్చు." అన్నాడు రామారావు మేనమామ గంగయ్య.

"భోజనమైందిలే" అని అరుగుమీద కూర్చున్నాడు రాజయ్య.

"మా ఇంట్లో పెళ్ళికొచ్చి ఎక్కడో భోంచెయ్యడమేంటి ? ఇందాక నీ కోసవడి గితే లేవన్నారు" అంది పెళ్ళికూతురి తల్లి.

"ఇక్కడే తిన్నాగా" అన్నాడు రాజయ్య.

"పెరుమాళ్ళు పెళ్ళానికి అన్న వరస. అక్కడికెళ్ళుంటాళ్ళే" అన్నారెవరో.

"పెరుమాళ్ల పనీమద్దెన జోరుగానే ఉంది. ఇక కొడుకుల కుజ్జోగాలైతే పట్ట పగ్గాలుండవు" అన్నాడు మరొకతను.


"చుట్టరికాలుంటె ఉంకోపాలి చూసు

నెలుగు రాడాళ్ళు
ఒక పిల్లాడితో
ఎన్నిరకాలుగా ఆడుకోవచ్చునో
లెక్కేసి చెప్పగలవా ?

సరి, ఇది చెప్పు
ఉదయాలు అనాదినించీ
సూర్య శిశువును
ఎన్ని విధాలుగా
ఎగరేసి పటుకున్నాయో
చెప్పు చూదాం.

ఈ
అందానికీ
ఆనందానికీ
అంతెక్కడ ?

—ఇస్మాయిల్



సంక్రాంతి ముగ్గులు    చిత్రం : సి. హెచ్. శారదాప్రసాదు. పెదవర్రు

కోవాలి గాని భోజనం జేసొచ్చావా.... బలే వోడివే దా.... దా.... కూత్త ఫలారం చెయ్యి" అని.

రాజయ్య చెయ్యి పట్టుకుని బలవంతంగా లోపలకు లాక్కెళ్ళాడు పెళ్ళికూతురు తండ్రి.

అతను రాజయ్యకు మేనమామకొడుకు. వయసులో చాలా స్నేహంగా, ఆత్మీయంగా వుండేవాళ్ళు. రాజయ్య మేనమామ పోవటం, తల్లికిచ్చిన పొలంమీద తగాదాలు, అలా.... ఏళ్ళు గడుస్తున్నకొద్దీ దూరమైపోయారు.

"దురగ పెళ్ళికాయనొచ్చాడు. ఇపుడు మనమెళ్ళకపోతే బాగోదని కాంతం గొడవ జేత్తన్నా. ఇంటో పరిస్థితినిబటి ఈలవదే అనుకున్నాడుగాని రామారావు దేముడల్లే ఆదుకున్నాడు. పెళ్ళికి రావడమే మంచిదయింది అనుకున్నాడు రాజయ్య.

* * *

పెళ్ళింట్లో ఆదరణ, పార్వతి అభిమానం, కొడుకు వైద్యం గురించి దిలాసా అన్నీ కలిసిన సంతోషంతో బయల్దేరాడు.

"ఇవుంచండి. దార్లో ఏమన్నా అవసరమొస్తుందేమో" అని జేబులోంచి ఇరవై రూపాయల నోటు తీసిచ్చాడు రామారావు. ఛటుక్కున అందుకున్నాడు రాజయ్య.

అందుకున్న మరుక్షణమే అనుకున్నాడు. తీసుకోకుండా వుండాల్సిందని.

అందరి ముందూ అదేదో తనకు లెక్కలోనిది కానట్లు విసిరేస్తుంటే రాజయ్య మరీ అదే ప్రాణమైనట్లు అందుకున్నాడేమోననిపించింది. దారిలో ఖర్చులేముంటాయి? గేదెతోపాటు ఇరవై మైళ్ళు నడిచినందుకు కూలీ! అది రామారావుకూ రాజయ్యకూ అక్కడున్న అందరికీ తెలుసు. కొంచెం చిన్నతనమనిపించింది రాజయ్యకు. ఎప్పుడూ లేనిది వున్నట్లు చెప్పుకునే అలవాటు లేదు రాజయ్యకు. చేతిలో డబ్బులేక పడే ఇబ్బందులు ఎవరితోనన్నా అనడానికెప్పుడూ సిగ్గుపడలేదు రాజయ్య. కాని ఇవాళెందుకో తన పేదరికం సిగ్గనిపించింది. కాని మనసులో ఏ మూలో ఆ ఇరవై రూపాయలతో మునిసిపాలాస్పత్రిలో దురగ పురుడెల్ల మారిపోద్దని ధైర్యంగా వుంది.

గేదె వెనకాల నెమ్మదిగా నడుస్తున్నాడు రాజయ్య. దారిలో చెట్లూ, చేమలూ, గుట్టలూ, మిట్టలూ, పల్చటి తెరవేసినట్లు మసక మసగ్గా కనిపిస్తున్నాయి.

జ్ఞాపకాల తెరల్లోంచి— గడచిన జీవితం మసక మసగ్గా మెదులుతోంది.

తనలో తను నవ్వుకుంటూ దిగులుగా

తల ఊపుకుంటూ అంతలోనే హుషారుగా గేదెని అదిలించి. పెద్ద పెద్ద అంగలు వేస్తూ వెళ్తున్నాడు రాజయ్య.

అప్పుడే పక్కనున్న పొలాల్లోంచి- కాలవ బోదెను దాటి రోడ్డెక్కారు నలుగురు మనుషులు. దగ్గరగా వచ్చేంతవరకూ వాళ్ళను చూడనేలేదు రాజయ్య చూశాక ప్రయాణంలో తోడు దొరికార్లే అని సంబరపడుతూ "ఎందాకా?" అనడిగాడు

"ఇదేలేగానీ గేదెవూరిదే?" అన్నాడొకడు

"మాశారంది"

"నీదేవూరు?"

ఆ అడిగే తీరులో ఎగతాళి వినిపించి-

"ఎందుకూ?" అన్నాడు రాజయ్య.

"నీదేవూరైతే మాకెందుకులే. నీ వూరు సువ్వెళ్ళు గేదె మా వూరొస్తుంది." అన్నాడు మరొకడు

"యాంటయ్యో ఏశాకోళ మాడతన్నావ్?" విసురుగా అన్నాడు రాజయ్య.

"ఓర్నియవ్వ. ముసల్నాయాల నీతో సంత్రా ఏలాకోలం" నిలబడి. పడీ పడీ నవ్వాడు మూడోవాడు.

దారి చీలింది. రాజయ్య నోతోపుతోసి గేదెను మళ్ళించారు. రాజయ్య వాళ్ళను పోనివ్వలేదు. కాని వాళ్ళ నలుగుర్లో ఒకడు చేతిలో సంచి లాక్కున్నాడు. అందులో పార్వతి "పిల్లలకోసం. ఒదినకోసం" అంటూ ఏమిటేమిటో పెట్టింది.

ఒకడు జేబుల్లో చెయిపెట్టి ఇరవై రూపాయలూ. ఇంకొక రెండు రూపాయల చిల్లరా ఉంటే లాక్కున్నాడు

రాజయ్య తిరగబడ్డాడు. కర్రెత్తాడు. బూతులు తిట్టాడు.

వాళ్ళు నోరెత్తలేదు

నలుగురి మధ్యా ఇక్కచిక్కిన రాజయ్య-వాళ్ళకదో ఆటలా వుంది. వాళ్ళు కొడుతూనె వున్నారు.

స్పృహ తప్పేంత వరకూ....

రాజయ్య తిడుతూనే వున్నాడు.

*    *    *

మూడు రోజులకు గవర్నమెంటు హాస్పటల్‌లో కళ్ళు తెరిచాడు రాజయ్య.

కళ్ళు విప్పగానే-

"సంటోడి కాలు?" అన్నాడు కాంతం వైపు చూసి.

"అడూ ఇక్కడే వున్నాళ్ళే. నువ్వు బెంగెట్టుకోకు." అంది కళ్ళు తుడుచుకుంటూ.

"దురగ?"

"బాగానే వుంది."

"ఆ లారీ వోళ్ళెవళ్లో సూసి ఆస్పత్రిలో పడెయ్యబట్టి బతికావుగాని-" అని వలవల ఏడ్చింది కాంతమ్మ.

"పర్లే. ఉప్పుడేడు పెందుకు? అయితే సంటోడికాలు బాగయినట్టేనా?" రామారావు చెప్పే వుంటాడు పెద్ద డాట్రుగారితో

"ఆయనేం సెబుతాడు. ఎయ్యిరూపాలు గేదెని మూలానే పోయిందని ఇంటిల్లిపాదీ తిట్టుకుంటున్నారు. ఆయనిటు తొంగి సూడనుకూడా సూడలేదు." అంది కాంతమ్మ.

రాజయ్య మాటాడలేదు.

*    *    *

రాజయ్య. కొడుకూ. ఇంటికొచ్చేసరికి ఎన్నాళ్ళ నుంచో స్థలంలో స్థలం కలుపుకోవాలనుకుంటున్న రామలింగం కోరిక నెరవేరింది

కాంతమ్మ కాపురం గొడ్ల చావిటోకి మార్చింది.

*    *    *

ఒక నెల తరవాత-

"ఓయ్ రాజయ్యా. రామారావు గేదె దొరికిందంట ఇన్నారా?" అన్నాడు రామలింగం.

కోళ్ళకు తౌడుండలు విసురుతున్న రాజయ్య చటుక్కున తలెత్తాడు.

"గణపారంలో దొరికిందంట. ఇన స్పెట్టర్గారెంటెట్టుకెళ్ళి నలుగుర్నీ పట్టేశారంట గేదే గాదయ్యా బాబూ. నష్టపరారమని ఆళ్ళ దగ్గరో నాలుగొందలూడగొట్టారంట. ఇద్దరూ పంచుకోనుంటార్లే" నవ్వాడు రామలింగం

విరిగిన చేతివైపు చూసుకుని నవ్వాడు రాజయ్య. కర్రకాలు టకటక లాడించుకుంటూ. వచ్చిన కొడుకుని చూసి-

"నష్టపరియారం" అని గొణుక్కున్నాడు రాజయ్య. ★

రేఖా గోరింటాకు పౌడర్
పండుగలకు, వివాహాది శుభకార్యములకు ఎల్లప్పుడు ఉపయోగించండి.


అన్నిఫ్యాన్సీ & పచారీ షాపులలోను లభించును


ఆధునిక గృహిణులు కోరు కొనేది
పని సులభతరం!
పరిశుభ్రముగా బాగు చేయబడిన బియ్యం.
నమ్మకమైన పాత బియ్యానికి పెట్టింది పేరు.
శ్రీ విజయ రైస్ కంపెనీ
గవర్నరుపేట, విజయవాడ-2. ☎ 73704
ఫోను చేసిన వెంటనే హూమ్ డెలివరీ చేయబడును